విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 4, ఫిబ్రవరి 2024

గుప్తనిధుల తవ్వకాల 9 మంది ముఠా అరెస్ట్

వారి వద్ద నుండి నాలుగు మోటార్ సైకిల్, ఎనిమిది సెల్‌ఫోన్లు స్వాధీనం : డీఎస్పీ గంగయ్య...

విశాలాంధ్ర-యాడికి: గుప్తనిధుల కోసం తవ్వకాలు చేపట్టిన 9 మంది ముఠాను పోలీసులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వీరి వద్ద నుండి నాలుగు మోటార్ సైకిళ్ళు, 8 సెల్‌ఫోన్లు, పికాసి, గడ్డపారను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వివరాల మేరకు మండల పరిధిలోని బోయరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కోటం హరి, కోటం పవన్ కుమార్, చింతకాయల నాగేష్ చింతకాయల శ్రీరాములు, చింతకాయల నగేష్, చింతకాయల రామచంద్ర, చింతకాయల పెద్దయ్య కొట్టం సురేంద్ర, పడమల ఓబులేసు, లు గుడిపాడు గ్రామ పరిధిలోని కంబగిరి స్వామి ఆలయ సమీపంలో గుప్త నిధుల కోసం ఈ 9 మంది ముఠా తవ్వకాలు చేపట్టారు. విషయం సి ఐ నాగార్జున రెడ్డి దృష్టికి వెళ్లగా జిల్లా ఎస్పీ అనర్బరాజన్ ఆదేశాలతో డీఎస్పీ గంగయ్య ఆధ్వర్యంలో సీఐ నాగార్జున రెడ్డి పోలీస్ సిబ్బంది అక్కడికి వెళ్లి గుప్త నిధుల ముఠాను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. వీరిని అదుపులో తీసుకుని కేసు నమోదు చేసినట్లు సీఐ నాగార్జున రెడ్డి తెలిపారు. ఈ దాడిలో పాల్గొన్న పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ ఈశ్వర్ రెడ్డి, పవన్ కుమార్ రెడ్డి, సూర్యనారాయణ, చాంద్ భాష మహేష్, శివశంకర్ పాల్గొన్నారు.

రూ.56 లక్షల విలువ చేసే 305 సెల్‌ఫోన్లు రికవరీ

- ఎస్పీ అన్బురాజన్ చేతులమీదుగా బాధితుల అందజేత

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం : స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో ఎస్పీ కేకేఎన్ అన్బు రాజన్ చేతుల మీదుగా రూ.56 లక్షల విలువ చేసే 305 సెల్‌ఫోన్లను రికవరీ చేసి శనివారం పోలీసులు బాధితులకు అంద జేశారు. ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పవరకు 8309 మొబైల్ ఫోన్లను రికవరీ చేశామని, వీటి విలువ సుమారు రూ.13.67 కోట్లు ఉంటుందన్నారు. మొబైల్ ఫోన్లు చోరీకు గురై అవి ఇతర రాష్ట్రాల్లో ఉన్నా రికవరీలో రాజీపడమని చెప్పారు. ఆర్టీసీ బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, తదితర ప్రదేశాలలో మొబైల్ ఫోన్లు తస్కరించే వారిపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఫోన్ చోరీకి గురైనా మిస్ అయినా చాట్ బాట్ లో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సిఈఐఆర్ ద్వారా నమోదు చేసుకోవాలన్నారు. సైబర్ విభాగం సి.ఐ షేక్ జాకీర్ సిబ్బందిని అభినందించి ప్రశంసా పత్రాలుఅందజేశారు. అనుమానాస్పదంగా సంచరించే వారిపై సమీపంలోని పోలీసుస్టేషన్‌కు లేదా ఎస్పీ మొబైల్ ఫోన్ 9440796800కు సమాచారం చేరవేయాలని విజ్ఞప్తి చేశారు.

గ్రామస్తుల ఆధ్వర్యంలోనే రథసప్తమి వేడుకలు జరపాలి

- హైకోర్టు తీర్పు..

విశాలాంధ్ర-ఉరవకొండ: అనంతపురం జిల్లాలో ప్రసిద్ధ బూదగవి సూర్యనారాయణ స్వామి ఆలయంలో రథసప్తమి వేడుక లను గ్రామస్తుల ఆధ్వర్యంలోనే జరపాలని హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చినట్లు సూర్యనారా యణ స్వామి సేవాసమితి ఆలయ కమిటీ చైర్మన్ సి.చిరంజీవి తెలిపారు. శనివారం ఉరవకొం డలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేవదాయ శాఖ వారి ఆధ్వర్యం లోనే బుదగవి సూర్యనారాయణ స్వామి దేవాలయ నిర్వహణ, రథ సప్తమి వేడుకలను జరుపుకోవడానికి అనుమతులు ఇవ్వాలని దేవాదాయ శాఖ కమిషనర్ వారు హైకోర్టును ఆశ్రయించారని కోర్టు గ్రామస్తులకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందన్నారు. ఆలయ జీర్ణోద్ధరణ వ్యవస్థాపకులు శ్రీ కాశీభట్ల అనంతరం శర్మ, సూర్యనారాయణ స్వామి సేవా సమితి ఆలయ కమిటీ, మరియు గ్రామ ప్రజల ఆధ్వర్యంలోనే నిర్వహించు కోవాలని ఉత్తర్వులు ఇచ్చినట్లు తెలిపారు. ఈనెల 15, 16వ తేదీలలో జరుగు రథసప్తమి వేడుకలను తమ ఆధ్వర్యంలోనే జరుపుతామని తెలి పారు. హైకోర్టు ఉత్తర్వులు పట్ల గ్రామస్తులు కూడా హర్షం వ్యక్తం చేశారు. దేవదాయ శాఖ గ్రూప్ టెంపుల్ ఈవో కృష్ణయ్యను విలేకరులు వివరణ కోరగా గ్రామస్తులకు అనుకూలంగా కోర్టు తీర్పు ఇచ్చిందన్నారు

జనసంద్రంగా మారిన జేసీ యువ చైతన్య బస్సు యాత్ర

విశాలాంధ్ర-యాడికి: తాడపత్రి మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి యువ చైతన్య బస్సుయాత్ర మూడవ రోజు జనసంద్రంగా మారింది. శనివారం యాడికి మం డల పరిధిలోని పుప్పాల తాండ, పుప్పాల, వెంగన్నపల్లి, భోగాలకట్ట, తూట్రాళ్లపల్లి, కొత్తపల్లి, రాయలచెరువు గ్రామాలలో టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి పర్యటించారు. ప్రతి గ్రామంలోనూ ప్రజలందరూ జేసి ప్రభాకర్ రెడ్డి బస్సు యాత్రకు స్వాగతం పలుకుతూ పూల వర్షం కురిపించారు. జెసి ప్రభాకర్ రెడ్డి గ్రామంలోని ప్రజలందరినీ ఆప్యాయంగా మాట్లాడిస్తూ వారి యోగ క్షేమాలను తెలుసుకుంటూ, భవిష్యత్తులో యువతకు ఉద్యో గాలు రావాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రి కావాలని, రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని గెలిపించుకొని రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందాం అని పిలుపునిచ్చారు. అనంతరం జెసి ప్రభాకర్ రెడ్డి మరియు జెసి అస్మిత్ రెడ్డి సమక్షంలో చవ్వా గోపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు ఆధ్వర్యంలో వందలాది కుటుంబాలు టిడిపి కండువా కప్పుకొని తెలుగుదేశం పార్టీ లోకి చేరారు, ఈ బస్సు యాత్రలో టీడీపీ మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, క్లాస్ వన్ కాంట్రాక్టర్ చవ్వా గోపాల్‌రెడ్డి, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, పరిమి చరణ్, మాదాల అనిల్, తిరంపురం నీలకంఠ,విశ్వనాథ్, గుందా నారాయణస్వామి, దడియాల ఆది, పెయింటర్ విజయ్, నంద్యాల రంగస్వామి, రవికుమార్‌రెడ్డి, విక్రమ్, కోడూరు నీలకంఠరెడ్డి, మధు రాజు పాల్గొన్నారు.

మెగా డీఎస్సీ కాదు మెగా దగాకోర్ డీఎస్సీ

- ఏఐవైఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొట్రెస్

విశాలంధ్ర-రాయదుర్గం రూరల్: ఏపీ ఎన్జీవో భవనంలో శనివారం ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం నిర్వహిం చారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొట్రేస్ మాట్లాడుతూ రాష్ట్రంలో 15 లక్షల పైగా నిరుద్యోగులు డీఎస్సీ నోటిఫికేషన్ కోసం ఎదురు చూస్తుంటే కేవలం 6,100 పోస్టులు మాత్రమే భర్తీకి రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం చెయ్యడం ప్రభుత్వం దగాకోరు డిఎస్సీగా అభివర్ణించారు. డీఎస్సీ అభ్యర్థుల్లో తీవ్ర అసంతృప్తిని మిగిల్చిం దన్నారు. జగన్ ప్రభుత్వం 2019 ఎన్నికల ముందు మెగా డీఎస్సీ ఇస్తామని చెప్పి ఐదేళ్ళగా నిరుద్యోగులను ఆశ చూపించి, మెగా మోసం చేశారన్నారు.అంతే కాకుండా అప్రంటిస్ విధానం తీసుకువచ్చి నిరుద్యోగులను నిలువునా మోసం చేశారని, తెలియజేశారు .రాష్ట్రము లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాకముందు రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య ఎక్కువగా ఉందని ,డీఎస్సీ నోటిఫికేషన్ ప్రతి ఏడాది విడుదల చేస్తామని ,మెగా డీఎస్సీ ద్వారా 23వేల పోస్టులను భర్తీ చేస్తానని హామీ ఇచ్చారన్నారు. అయితే వైసిపి అధికారంలోకి వచ్చాక గడచిన నాలుగున్నర సంవత్సర కాలంలో ఒక్క డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయలేదన్నారు. నిరుద్యోగులు ఐదు సంవత్సరాలుగా కోచింగ్ సెంటర్లలో స్టడీ సర్కిల్లో తిరుగుతూ హాస్టల్లో ఉంటూ డీఎస్సీ కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఈ సమయంలో మినీ డీఎస్సీ ద్వారా అభ్యర్థులు తీవ్ర అసంతృప్తికి గురయ్యారని తెలిపారు.మెగా డీఎస్సీ ఇవ్వకపోతే వైయస్సార్ ప్రభుత్వం పతనం తప్పదని హెచ్చరించారు.

అక్రమ బదిలీలు ఆపాలి..

విశాలాంధ్ర-ఉరవకొండ: వజ్రకరూరు మండలం పిసి ప్యాపిలి గ్రామ సమీపంలో ఉన్న సుజాలాన్ పవన విద్యుత్ ప్రాజెక్టు సంస్థలో పని చేస్తున్న దాదాపు 35 మంది ఇంజనీర్లను కంపెనీ యాజమాన్యం గుజరాత్ రాష్ట్రా నికి బదిలీ చేశారు. దీనికి నిరసనగా శనివారం సుజలాన్ కార్యాలయం ముందు ఇంజనీర్లు ఆందోళన నిర్వహించారు. చాలీచాలని జీతాలతో కుటుంబాన్ని నెట్టుకొస్తున్న తమను ఇలా అక్రమంగా బదిలీ చేయడం అన్యాయమని ఇంజనీర్లు తమ ఆవేదన వ్యక్తం చేశారు. బదిలీలను వెం టనే నిలిపివేసి స్థానికంగానే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.

29న ప్రజా చైతన్య సభను విజయవంతం చేయండి

ప్రజారక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ రాములు

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: ఈనెల 29న ప్రజా చైతన్య సభను విజయవంతం చేయాలని ప్రజా రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు శ్రీరాములు కోరారు. శనివారం ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయలసీమల జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టుల సమస్యలైన భైరవంతిప్ప ప్రాజెక్టు,పేరూరు డ్యామ్ కాల్వపనులు, రైతు సమస్యలు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సమస్యలు, ఎస్సీ ఎస్టీ జాబితాలోకి చేర్చాలని, రజకలు ఎస్సీ జాబితాలోకి చేర్చాలని ఉద్యమాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలకి కేంద్ర ప్రభుత్వాలకు తెలియజేశా మన్నారు. వడ్డెర, వాల్మీకులని ఎస్టీలకు చేర్చాలని పోరాటాలు కొనసా గుతున్నాయి అన్నారు. బేడ బుడగ జంగం కులస్తులకు సంచార జాతర వారికి కుల సర్టిఫికెట్లు కోసం ఉద్యమాలు సాగిస్తామన్నారు. ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్లకు బడ్జెట్ కేటాయించకపోవడంతో ఎస్సీ ఎస్టీ సామాజిక వర్గ ప్రజలు నష్టపోతున్నారని వాపోయారు.

బీసీలకు రాజ్యాధికారం కల్పించిన ఘనత టీడీపీదే

• దౌర్జన్యాలు దోపిడీల పాలన తోపుదుర్తి కుటుంబానిదే

• మాజీ మంత్రి పరిటాల సునీత

విశాలాంధ్ర-రాప్తాడు: నియోజకవర్గ కేంద్రం రాప్తాడు టిడిపి కార్యాలయంలో శనివారం హిందూపురం పార్లమెంటు బీసీ సెల్ అధ్యక్షుడు కుంటిమద్ది రంగయ్య ఆధ్వర్యంలో జయహో బిసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి పరిటాల సునీత హాజరై మాట్లాడారు. నాయకులు కార్యకర్తలు ముందుగా బైక్ ర్యాలీ నిర్వహించారు. పరిటాల సునీత మాట్లాడుతూ నాడు పరిటాల రవీంద్ర ఎంతో మంది బీసీలకు అండగా నిలబడి రాజకీయ అందలం ఎక్కించారన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి బీసీల పై దాడులు చేయడం, బెదిరించి ఆస్తులు, పొలాలు లాక్కోవడం వంటివి చేశారన్నారు. శనివారం కనగానపల్లి చంద్రాచర్లకు చెందిన బోయ శివయ్య తన తన సమస్యను చెప్పుకుంటే అందరి మధ్యన అవమానించడం దారుణమని మండిపడ్డారు. పేరూరు ప్రాజెక్ట్ కు నీరందించేందుకు మూడు రిజర్వాయర్లను వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని క్యాన్సిల్ చేయించి ముట్టాల, తోపుదుర్తి, దేవరకొండ రిజర్వాయర్లు అంటూ కొత్త ప్రతిపాదన చేశారన్నారు. నేటికీ ఒక ఎకరా కూడా భూసేకరణ జరగలేదన్నారు. జాకీ పరిశ్రమ యాజమాన్యాన్ని రూ.15కోట్లు డిమాండ్ చేసి 10వేల మంది మహిళలకు అన్యాయం చేశారన్నారు. రాక్రీట్ సంస్థ పేరుతో హౌసింగ్ లో రూ. 200కోట్ల దోపిడీ చేశారన్నారు. వస్త్ర పరిశ్రమలు ఏర్పాటు చేస్తానని చెప్పిన ఎమ్మెల్యే ఎలాంటి పరిశ్రమలు నెలకొల్పకుండానే 12ఎకరాలలో, 5వేల మందికి ఉపాధికోసం వాటిని ఏర్పాటు చేసినట్టు, రామగిరి బంగారు గనులు తెరిపించి 2వేల మందికి ఉపాధి కల్పించానని, కనగానపల్లి మండలంలో 2600 ఎకరాల్లో సోలార్ పార్క్ ఏర్పాటు చేశానని అబద్ధాలు చెబుతుంటారని విమర్శించారు. బీసీలు తలుచుకుంటే ఏం చేస్తారన్నది 2024ఎన్నికల్లో వైసీపీకి తెలిసి వస్తుందని సునీత అన్నారు. కార్యక్రమంలో వక్కలిగ స్టేట్ కన్వీనర్ పాండురంగయ్య,మండల కన్వీనర్ పంపుకొండప్ప ప్రధాన కార్యదర్శి దగ్గుబాటి శీనా ఎంపీటీసీ జాఫర్, సర్పంచులు సీనయ్య, నరేష్, ఉజ్జినప్ప బాబయ్య ,ఎర్రగుంట నారాయణస్వామి, మరూరు గోపాల్, పంపు ఇంద్ర, సాకే నారాయణస్వామి, గంగలకుంట రమణ, కృష్ణ, పుల్లలరేవు గోపాల్, రామనేపల్లి రాము, రమేష్, జయరాముడు, బీరన్న తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న పరిటాల సునీత

బీసీలను నిలువునా మోసం చేస్తున్న తోపుదుర్తి కుటుంబం

- వారిపై అక్రమ కేసులు, దాడులు పెట్టి.. హింసించారు
-ఆత్మకూరు, రాప్తాడు జయహో బీసీ సభల్లో పరిటాల సునీత

విశాలాంధ్ర- ఆత్మకూరు: నియోజకవర్గంలో బీసీలను అడుగడుగునా మోసం చేస్తూ.. వారిపై దాడులు చేస్తున్న కుటుంబం.. రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి కుటుంబం అని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. హిందూపురం పార్లమెంటు బీసీ సెల్ అధ్యక్షుడు ఇంటి మద్యలో రంగయ్య ఆధ్వర్యంలో ఆత్మకూరు, రాప్తాడు మండల కేంద్రాల్లో జయహో బీసీ సభలు జరిగాయి. ముందుగా ఉదయం ఆత్మకూరు మండల కేంద్రంలో మాజీ మంత్రి పరిటాల సునీతతో కలసి భారీ ర్యాలీ నిర్వహించారు. మధ్యాహ్నం రాప్తాడులో కూడా భారీ స్థాయిలో పార్టీ శ్రేణులు, నాయకులు భారీ ద్విచక్రవాహనాల ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి సొంత మండలంలో కూడా బీసీలకు న్యాయం చేయలేదన్నారు. బీసీల కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం అన్నారు. ఆ రోజు ఎన్టీఆర్.. ఈ రోజు చంద్రబాబు బీసీలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. బీసీ కార్పొరేషన్ల పేరుతో అన్ని కులాల వారికి రుణాలు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. అలాగే కుల వృత్తుల వారికి పని ముట్లు ఇచ్చి ఆదుకుందన్నారు. చేనేతలకు, మత్స్యకారులకు ప్రోత్సాహకాలు ఇచ్చామన్నారు. బీసీల్లో ప్రధానమైన కులమైన బోయలను ఎస్టీ జాబితాలో చేర్చే విధంగా అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంట్ కు పంపామన్నారు. కానీ జగన్ ప్రభుత్వం వచ్చాక.. రాష్ట్రంలో ఏ ఒక్క బీసీకు కూడా న్యాయం జరగలేదన్నారు. పైగా కార్పొరేషన్లు ఏర్పాటు చేసి కనీసం వారు కూర్చునేందుకు కుర్చీలుకూడా ఇవ్వలేదన్నారు. కేవలం బీసీలకు న్యాయం చేస్తున్నామని చెప్పే జగన్ ప్రభుత్వంలో ఏ ఒక్క బీసీ బాగుపడింది లేదన్నారు. మరోవైపు ప్రకాష్ రెడ్డి ఎమ్మెల్యే అయ్యాక రాప్తాడు నియోజకవర్గంలో బీసీలకు రక్షణ లేకపోగా అనేక మందిపై దాడులు, కేసులు పెట్టారన్నారు. చాలా మంది బీసీల భూములు లాకున్నారని ఆరోపించారు. మీ హయాంలో ఎంత మంది బీసీలకు ఇళ్లు కట్టించారో చెప్పాలన్నారు. ఎన్నికలకు ఇక ఎంతో సమయం లేదని.. వచ్చేది తెలుగుదేశం పార్టీనేనని.. ప్రతి ఒక్క బీసీకి మళ్లీ పూర్వ వైభవం వస్తుందన్నారు. ఈ ఐదేళ్లలో ఇచ్చిన ఏ హామీని ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి నెరవేర్చలేదని పరిటాల సునీత అన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసి విశాలాక్షి, ఆత్మకూరు టిడిపి మండల కన్వీనర్ ముట్టాల శ్రీనివాసులు నాయకులు వెంకటనారాయణ ఓబులేసు, ఓబుళపతి, లక్ష్మీదేవమ్మ తదితరులు పాల్గొన్నారు.

పలు పోలింగ్ కేంద్రాల తనిఖీ

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: వజ్రకరూరు మండలంలో పలు పోలింగ్ కేంద్రాలను జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ తనిఖీ చేశారు. శనివారం వజ్రకరూరు మండలంలోని పిసి.కొత్తకోట, పిసి.ప్యాపిలి, రాగులపాడు గ్రామాలలోని 96, 97, 98, 99, 87, 88 పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. అలాగే పందికుంట, తట్రకల్లు, గంజికుంట, వజ్రకరూరు, కొనకొండ్ల మరియు గుళ్ళాపాల్యం గ్రామాలలోని 89, 90, 91, 84, 85, 82, 83, 65, 66, 67, 68, 69, 70, 71, 51, 52, 53, 54, 55, 56, 57, 58, 60, 61, 62 పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా పోలింగ్ కేంద్రాలలో అవసరమైన వసతుల కల్పనపై ఆరా తీశారు. కార్యక్రమంలో తహసిల్దార్, బిఎల్‌ఓలు, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వంలో మహిళలకు రక్షణ కరువు ..

బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీలో నాయకులు

విశాలాంధ్ర-పామిడి: గుంతకల్లు నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే ఆర్.జితేంద్ర గౌడ్ ఆదేశాల మేరకు పామిడి పట్టణం 15వ వార్డులో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం టీడీపీ నాయకులు ఇంటింటికి తిరుగుతూ సంక్షేమ పథకాలు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా బొమ్మ మోహన్ కృష్ణ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ప్రజలకు మహిళలకు రక్షణ కరువైందని ప్రజలకు మంచి భవిష్యత్తు కావాలంటే అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నా వైసీపీ ప్రభుత్వనికి వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని, టిడిపి,జనసేన ప్రభుత్వం ఏర్పడి చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే రాష్ట్ర భవిష్యత్తు బాగుంటుందని రిజిస్ట్రేషన్ చేసి సంక్షేమ పథకాలను వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు కార్యక్రమంలో పత్రా శీన, బూత్ కన్వీనర్ బొమ్మ మురళి, చీమల రాము, వన్నూరు వలి, యుగంధర్, మస్తాన్, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టం దరఖాసుదారుల చిరునామాలు వెల్లడించడం నేరం

- హైకోర్టు అడ్వకేట్ కోరి చంద్రశేఖర్

విశాలాంధ్ర-ఉరవకొండ: సమాచార హక్కు చట్టం 2005 ద్వారా ఎవరైనా ఏదైనా వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు సమాచారం కొరకు దర ఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల యొక్క వివరాలను గోప్యంగా ఉంచాలని అలా కాకుండా రాజకీయ నాయకులకు, దరఖాస్తు సంబంధం లేని ప్రభుత్వ వ్యవస్థలకు గాని బాహ్య ప్రపంచం లో ఉన్న ఎంతటి స్థాయిలో ఉన్నవారికి గాని విషయాలను చేరవేయడం చట్ట రీత్యా నేరమని హైకోర్టు అడ్వకేట్ కోరి చంద్రశేఖర్ అన్నారు. శనివారం స్థానిక విశ్రాంతి ఉద్యోగుల భవనంలో సమాచార హక్కు పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో చట్టం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దరఖాస్తుదారుల చిరునామాను బయటకు తెలియజేస్తే సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు (ఉత్తర్వుల ప్రకారం) వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సమాచార హక్కు చట్టం లోని సెక్షన్ 21 క్రింద రూపొందించిన రూల్స్ ప్రకారము సమచార దరఖాస్తు చట్టాన్ని వినియోగించు , చట్టం అమలు కోసం కృషి చేస్తున్న దరఖాస్తుదారుల, కార్యకర్తల పై ఎలాంటి దావాలు వేయడం గాని, ప్రాసిక్యూట్ చేయడం గాని కుదరదని సమాచార హక్కు చట్టం దరఖాస్తుదారుల కార్యకర్తలపై చర్యలు తీసుకొనే అధికారం ఎవరికి లేదని ఢిల్లీ హైకోర్టు డబ్ల్యూ పి (సి) నెంబర్ 5688/2010 సీఎం, నెంబర్ 11183/2010 కేసులో 12.01.2011న తీర్పు ఇచ్చిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు పరిరక్షణ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ హరి ప్రసాద్ యాదవ్, సమాచార హక్కు పరిరక్షణ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జి.వన్నూరు సాబ్, విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు కె.కిష్టప్ప, ఎన్.వెంకట స్వామి, ఏ.వీరన్న ఎన్, నారాయణ పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ADITYA BIRLA FINANCE(STSL), ANANTHAPUR BRANCH ...

AP LAW FIRM

తేది: 03-02-2024

హీరేహాల్ ఎంపీడీఓగా రఘునాథ్

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండల కేంద్రంలోని మండల పరి షత్ కార్యాలయంలో మండల పరి షత్ అభివృద్ధి అధికారిగా జి.రఘు నాథ్ శనివారం బాధ్యతలు చేప ట్టారు. ఈ సందర్భంగా మండలంలో విధులు నిర్వహిస్తున్న సూపర్‌డెంట్, ఇన్ చార్జ్ ఎంపిడిఓ బాస్కర్‌బాబు విడపనకల్లు మండలానికి బదిలీ కావడంతో ఈ స్థానంలో ఆత్మకూరు మండల ఎంపిడిఓగా విధులు నిర్వహిస్తున్న జి.రఘునాథ్అక్కడికి అబదిలీ అయ్యారు.

నేడు నాలుగో విడత ఆసరా కార్యక్రమం..

విశాలాంధ్ర-రాయదుర్గం రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆసరాను 4.వ .విడత పట్టణంలో జిల్లా పరిషత్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ శని వారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి, ఏపీఐఐసీ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ పోరాళ్ళ శిల్ప, మార్కెట్ యార్డ్ చైర్మన్, ఎంపీపీ, జడ్పిటిసి, మునిసిపల్ కౌన్సిలర్లు, అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరవుతున్నారని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా పట్టణ ప్రజలను కోరారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులకు శిక్షణ

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: జిల్లా వ్యాప్తంగా మార్చి 3వ తేదీన పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహణ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య కార్యాలయ సమావేశ భవనంలో శనివారం జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ. బి. దేవి అధ్యక్షతన జరిగింది టీకాల ద్వారా నివారించగల వ్యాధుల మీద అవగాహన కల్పించారు. పల్స్ పోలియో వ్యాధి వ్యాప్తి వ్యాధి వ్యాపించిన తర్వాత వచ్చే లక్షణాల గురించి వారు వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డా.యుగంధర్ మాట్లా డుతూ... జిల్లా వ్యాప్తంగా మూడు రోజుల పాటు జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం ఉదయం 7 గంటల నుండి మొదలై సాయంత్రం 6 గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు. సున్నా నుండి ఐదు సంవత్సరాల వయసున్న పిల్లలను గుర్తించి వారికి పల్స్ పోలియో రోజున టీకా రెండు చుక్కలు ఇవ్వాలని తెలిపారు. ఇందులో ముఖ్యంగా అర్హులైన చిన్నపిల్లల జాబితా అంగన్వాడి మరియు ఆశ కార్యకర్త, ఏఎన్ఎంలు ముందుగానే సిద్ధం చేసుకుని ఉండాలని సూచించారు. మొదటి రోజున పల్స్ పోలియో చుక్కలు పొందని పిల్లలకు మిగిలిన రెండు రోజుల్లో నేరుగా వారి వద్దకే వెళ్లి పోలియో చుక్కలు అందించాలని తెలిపారు. పల్స్ పోలియో చుక్కలు వేసేముందు టీకా యొక్క స్థితి గతులను సూచించే వ్యాక్సిన్ వైల్ మానిటర్ గమనించి పోలియో చుక్కలు వేయాలని తెలిపారు. పోలియో చుక్కలు పిల్లలకు నోట్లో వేసే సమయంలో సూర్యరశ్మి పిల్లలకు నేరుగా తాకకుండా నీడ లో నే అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యూక్లియర్ వైద్యాధికారి డా.గంగాధర్ రెడ్డి, డబ్ల్యూ హెచ్ ఓ ప్రతినిధి డా. మురారి పిహెచ్సి వైద్యాధికారులు మరియు జిల్లా వ్యాక్సిన్ స్టోర్ మేనేజర్ డివిఎస్ రాజు, సుబ్రహ్మణ్యం, శ్యామ్యూల్, రమేష్ బాబు,వెంకట రెడ్డి, పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 4, ఫిబ్రవరి 2024

విద్యుత్ సమస్యపై రోడ్డెక్కిన రైతులు

విశాలాంధ్ర-ముదిగుబ్బ: కొన్ని రోజులుగా తాము ఎదుర్కొంటున్న కరెంటు సమస్యను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండలంలోని ముదిగుబ్బ, గుంజేపల్లి, పొడ రాళ్లపల్లి, రామస్వామి నాయక తండా, గుడంపల్లి తండా, మంగళమడక, తదితర గ్రామాల్లోని సుమారు 100 మంది రైతన్నలు శనివారం ముదిగుబ్బ విద్యుత్ సబ్ స్టేషన్ ముట్టడించి అనంతరం జాతీయ రహదారిపై పెద్ద ఎత్తున రాస్తారోకో నిర్వహించారు, సీపీఐ, టిడిపి పార్టీల మద్దతుతో జరిగిన ఆందోళన కార్యక్రమంతో ముదిగుబ్బ పట్టణంలో అనంతపురం చెన్నై జాతీయ రహదారిపై పెద్ద సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి. ఈ విషయం తెలిసిన వెంటనే ముదిగుబ్బ అర్బన్ సీఐ యతేంద్ర తన సిబ్బందితో సంఘటన స్థలానికి వచ్చి రైతులకు నచ్చజెప్పి ఆందోళన కార్యక్రమాన్ని విరమింపజేసి వాహనాల రాకపోకలకు అంతరాయం లేకుండా చేశారు, అంతటితో సంతృప్తి చెందని రైతులు సీపీఐ, టిడిపి నాయకుల ఆధ్వర్యంలో విద్యుత్ సబ్ స్టేషన్‌లోనే ఆందోళన దిగారు. సీఐ యతేంద్ర విద్యుత్ శాఖ అధికారులకు ఫోన్ చేసి కార్యాలయానికి పిలిపించారు, త్వరలోనే విద్యుత్ సమస్యను పరిష్కరిస్తామని సీపీఐ టీడీపీ నాయకులు చల్ల శ్రీనివాసులు, మనోహర్ నాయుడు, ఆధ్వర్యంలో రైతులకు నచ్చచెప్పడంతో పరిస్థితి సద్దుమణిగి రైతులు వెను తిరిగి వెళ్లిపోయారు.

సంక్షేమ పథకాలను నిష్పక్షపాతంగా అమలు చేస్తున్నది వైసీపీనే..

-మంత్రి ఉషశ్రీ చరణ్.

విశాలాంధ్ర-సోమందేపల్లి: పేద ప్రజలకు ప్రభుత్వం అందించే పథకాలను ప్రాంతీయ, కుల, మత వర్గ పార్టీ భేదం లేకుండా అర్హులైన ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం మన జగనన్న ప్రభుత్వమని పెనుకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి ఉషశ్రీ చరణ్ పేర్కొన్నారు. మండల పరిధిలోని నడింపల్లి, కేత గాని చెరువు, చాలా కూరు, బ్రాహ్మణపల్లి, పందిపర్తి, ఈదుల బలాపురం, పంచాయతీలలో శనివారం మంత్రి ఆత్మీయ పలకరింపులో భాగంగా రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మీ ఇంటికి, మీ కుటుంబానికి ,మీకు జగనన్న ప్రభుత్వంలో మంచి చేకూరి ఉంటే ఆయనకు ఓట్లు వేయండి, ప్రతిపక్ష పార్టీలు లేనిపోని అపోహలు ప్రభుత్వం పైన రుద్దుతున్నాయని వారి మాటలు నమ్మొద్దని గతంలో 600 హామీలు ఇచ్చిన చంద్రబాబు ప్రభుత్వం ఏ ఒక్కటి నెరవేర్చలేదని మన ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి మంచి చేయడం జరిగిందని దీన్ని గుర్తు పెట్టుకొని మరోసారి జగన్‌ను ముఖ్యమంత్రి చేసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గంగమ్మ వెంకటరత్నం, కన్వీనర్ నారాయణరెడ్డి, జడ్పిటిసి డిసి అశోక్, మేజర్ పంచాయతీ సర్పంచ్ గంగాదేవి నరసింహమూర్తి, సేవాదళ్ అధ్యక్షులు వేణు, మాజీ సర్పంచ్ రమాకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

ఫ్లెక్సీలు చించిన కార్యకర్తలు :

పెనుకొండ ఎమ్మెల్యే శంకర్నారాయణ అసమ్మతి నేత అశ్వత్తమ్మ ఇంటికి మంత్రి ఉషశ్రీ చరణ్ వెళ్లడంతో లక్ష్మి నర్సప్ప వర్గీయులు ఆగ్రహంతో ఊగిపోయారు మంత్రి వెంట వెళ్లకూడదని లక్ష్మీ నరసప్పను బంధించారు .అదే పంచాయతీలో నీ గుడ్డం నాగేపల్లి లో మంత్రి పర్యటన ఉండగా పంచాయతీలోని నాయకులు, కార్య కర్తలు రాకపోవడంతో మంత్రి మరో గ్రామానికి పర్యటనకు వెళ్లడం జరిగింది. ఫెక్సీలు చింపివేశారు.

రాజన్న రాజ్యం కోసం సై..

- అస్త్ర శస్త్రాలు సిద్ధం చేసుకుంటున్న పీసీసీ అధ్యక్షురాలు షర్మిలరెడ్డి
- 5న మడకశిర నుంచి ఎన్నికల ప్రచార శంఖారావం ..

విశాలాంధ్ర-గుడిబండ: రాష్ట్రంలో రాజన్న రాజ్యం కోసం పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల నడుంబిగించింది. తన తండ్రి కీర్తిశేషులు స్వర్గీయ వైయస్ రాజశేఖర్‌రెడ్డి గతంలో రాజీవ్‌పల్లె బాటను ప్రారంభించిన మడకశిర ప్రాంతం నుండి ఎన్నికల ప్రచార శంఖారావం పూరించనుంది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తెచ్చేందుకు కార్యాచరణతో ముందడుగు వేస్తున్నది. మడకశిర నియోజకవర్గంలో మాజీ పీసీసీ అధ్యక్షుడు ప్రస్తుత సీడబ్ల్యూసీ సభ్యుడు రఘువీరారెడ్డి 30 ఏళ్లుగా ఎంతోమంది రాజకీయ నాయకులను తయారు చేశారు. ఆయన అనుచరులే నేడు టీడీపీ, వైకాపా పార్టీలో ముఖ్య నాయకులుగా చలామణీ అవుతున్నారు. ప్రస్తుతం టీడీపీలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండుమల తిప్పేస్వామి, మాజీ ఎమ్మెల్యే ఈరన్న, వైకాపా పార్టీలో గుడిబండ మాజీ జడ్పీటీసీ జిబి శివకుమార్, అమరాపురం వాగేష్, అగలి మహేంద్ర, రొళ్ల ఇండిపెం డెంట్ జడ్పీటీసీ అనంతరాజు ఇలా ఎందరో నాయకులు రఘువీరా వద్ద రాజకీయ ఓనమాలు నేర్చుకున్న వారే. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీలో రఘు వీరారెడ్డిది రెండో స్థానం. ఆయనంటే వైఎస్ రాజశేఖర్ రెడ్డికి కూడా ఎంతో నమ్మకం. అందుకే ఇక్కడి నుంచి తన ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తే శాసనసభ ఎన్నికల్లో టీడీపీ, వైసీపీని ధీటుగా ఎదుర్కోవచ్చని, తనకు తిరుగుండదని వైఎస్ తనయురాలు వైఎస్ షర్మిల భావిస్తున్నది. ఈ మేరకు అస్త్ర శస్త్రాలను సిద్ధం చేసుకుంటున్నది. రెండు నెలల క్రితం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా ఆశీస్సులు కోరుతూ కాంగ్రెస్ ముందడుగు కార్యక్రమాన్ని నియోజక వర్గ వ్యాప్తంగా ఉన్న 358 గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే కరికెర సుధాకర్ చేపట్టినప్పుడు గ్రామాల్లో అభివృద్ధి జరిగింది... కేవలం ఒక్క రఘు వీరారెడ్డితోనే అని గ్రామస్తులు సుధాకర్ దృష్టికి తెచ్చారు. ఇక రాజశేఖర్‌రెడ్డి హెలికాప్టర్ ప్రమాదంలో మరణించడం.. అనంతర పరిణామాల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన జరగడం, జగన్మోహన్ రెడ్డి వైఎస్ఆర్ పార్టీని స్థాపించడం.. పరిణామాలతో 10 ఏళ్ల నుంచి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఉనికి కోల్పోయింది. కాంగ్రెస్ క్యాడర్ అంతా ఇతర పార్టీల్లో చేరిపోయారు. ఆ పార్టీని రాష్ట్ర ప్రజలు కనీసం దరిదాపుల్లోకి రానివ్వలేదు. ఈ నేపథ్యంలో షర్మిలరెడ్డి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న తర్వాత కాంగ్రెస్ పార్టీ నాయకుల్లో జోష్ పెరిగింది. కాంగ్రెస్ పార్టీతోనే ప్రత్యేక హోదా సాధ్యమవుతుందని ప్రతిఒక్కరూ ఎదురు చూస్తున్నారు.. ఈ క్రమంలో ఈనెల 5వ తేదీన మడకశిర పట్టణంలో జరిగే షర్మిలారెడ్డి రోడ్‌షో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని సీడబ్ల్యూసీ సభ్యుడు రఘువీరారెడ్డి, సుధాకర్ శ్రేణులను కోరారు.

హిందూపురం ప్రధాన సర్కిల్స్‌లో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలి : సీపీఐ పార్టీ వినతి

విశాలాంధ్ర - హిందూపురం : హిందూపురంలో నిత్యం రద్దీగా ఉండి ఎక్కువ ట్రాఫిక్ ఉన్న సెంటర్స్‌లో ట్రాఫిక్ సిగ్నల్స్‌ను ఏర్పాటు చేయాలని, రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కి, సిపిఐ పార్టీ విజ్ఞప్తి చేసింది. రహ్మత్ పురం సర్కిల్, అంబేద్కర్ సర్కిల్, చిన్న మార్కెట్, గురునాథ్ సర్కిల్, మేలాపురం సర్కిల్, పరిగి రోడ్డు నందు కంచి కామాక్షి కళ్యాణమండపం వద్ద, బెంగళూరు రోడ్డు సర్కిల్, గాంధీ సర్కిల్ వద్ద ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం కలుగుతున్నదని, నిత్యం ప్రజలు రాకపోకలు ఈ ప్రధాన సర్కిల్స్‌లో వెళ్తుంటారని, వెంటనే తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. పరిశ్రమలకు వెళ్తే కార్మికులు, పాఠశాల, కాలేజీ విద్యార్థులు ఎక్కువగా ఉదయం సాయంత్రం వేళల్లో ప్రయాణం చేస్తున్న సందర్భాల్లో పలు ప్రమాదాలు ట్రాఫిక్ సిగ్నల్స్ లేక పోవడం వల్ల జరుగుతున్నాయని తెలిపారు. అలాగే హిందూపురం మున్సిపాలిటీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

మంత్రి పెద్దిరెడ్డి వ్యాఖ్యలు వెనక్కు తీసుకోవాలి ..

సీడబ్ల్యూసీ సభ్యుడు రఘువీరారెడ్డిపై చేసిన ఆరోపణలు అర్థరహితం.. మాజీ ఎమ్మెల్యే సుధాకర్

విశాలాంధ్ర బ్యూరో శ్రీ సత్యసాయి : సత్య సాయి జిల్లాలో నిన్నటి రోజు ఎన్నికల నేపథ్యంలో మడకశిర నియోజకవర్గంలో పర్యటించిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాజీ మంత్రి రఘువీరా రెడ్డిపై చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే సుధాకర్ పేర్కొన్నారు శనివారం మడకశిర పట్టణంలోని జూనియర్ కళాశాల ఎదుట సమావేశంలో మాట్లాడుతూ పదవుల కోసం ఏనాడూ రఘువీరారెడ్డి ఆశ పడలేదని రాహుల్ గాంధీకి అవమానం జరిగిందని ఉద్దేశంతో రఘువీరారెడ్డి రాజకీయాలకు వచ్చారన్నారు. రఘువీరారెడ్డి ప్రజలకు చేసిన సేవలను గుర్తించి పదవులు వచ్చాయే తప్ప పదవుల కోసం ఏరోజు ఆశపడ లేదన్నారు. సుప్రీంకోర్టు జడ్జితో అయినా సరే విచారణ చేసిన సరే రఘువీరారెడ్డి ఎలాంటి అవినీతి ఆరోపణలు చేయలేదన్నారు స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి పల్లెబాట మడకశిర నియోజకవర్గం నుంచి ప్రారంభించాలన్నారు. అదే బాటలో తన కూతురు షర్మిల 5వ తేదీ సోమవారం మడకశిర నుండి పల్లెబాట ప్రారంభిస్తారని నియోజకవర్గంలో నలుమూలల నుండి కాంగ్రెస్ పార్టీ అభిమానులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో తిరలి రావాలని వారు కోరారు.

11న ఉచిత గుండె వైద్య శిబిరం

విశాలాంధ్ర-ధర్మవరం: హిందూపురం పట్టణంలో అల్ హిలాల్ స్కూల్-(ఆర్‌పిజిటి రోడ్డు)లో ఈనెల 11వ తేదీ ఆదివారం ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆత్మీయ ట్రస్ట్ చైర్మన్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు సెట్టిపీ జయచంద్రారెడ్డి తెలిపారు. శనివారం మాట్లాడుతూ ఉచిత గుండె వైద్య శిబిరం ఆత్మీయ ట్రస్ట్ ధర్మవరం వారి ఆధ్వర్యంలో యూటీఎఫ్ హిందూపూర్ జోన్ వారి సహకారంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిబిరంలో బ్లడ్ షుగర్/ బీపీ/ ఈసీజీ/ 2డి ఎకో ఉచితంగా చేస్తామన్నారు. ఈ అవకాశాన్ని పేదలు సద్వినియోగం చేసుకోవాలన్నారు

రైల్వే ప్రయాణికులకు అల్పాహారం పంపిణీ

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని పాండురంగ స్వామి దేవాలయంలో గల శ్రీ సత్యసాయి భజన మండలి వారు శనివారం దాదాపు 300 మందికి ధర్మవరం రైల్వేస్టేషన్‌లో భక్తులకు టి,బిస్కెట్లు, అల్పాహారాన్ని పంపిణీ చేశారు. అనంతరం భక్తాదులకు బాబా ఆధ్యాత్మిక పలుకులను తెలియజేశారు. తదుపరి రైల్వే ప్రయాణికులు శ్రీ సత్యసాయి భజన మండలి వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. తదుపరి స్టేషన్ మాస్టర్ నరసింహనాయుడు మాట్లాడుతూ శ్రీ సత్య సాయి భజన మండలి వారు గత కొన్ని సంవత్సరాలుగా పుట్టపర్తికి వెళ్ళు రైల్వే ప్రయాణికులకు అల్పాహార పంపిణీ చేయడం సంతోషకరం అన్నారు.

గాంధీనగర్ రైల్వే గేట్ వంతెన మార్గం మూసివేత

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని గాంధీనగర్ రైల్వే గేట్ వంతెన మార్గం ఈనెల నాలుగవ తేదీ నుంచి 23వ తేదీ వరకు వందన మార్గం మూసివేస్తున్నట్లు అనంతపురం ఎస్ఎస్ఈ విభాగం అధికారి రమేష్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నట్లు స్టేషన్ మాస్టర్ నరసింహా నాయుడు తెలిపారు. ధర్మవరం పట్టణం నుంచి రైల్వే స్టేషన్ తో పాటు కొత్తపేట చికిచెర్ల ప్రాంతాలకు ఈ మార్గంలోనే రాకపోకలు జరిగేవి వంతెన వద్ద ఎక్స్టెన్షన్లు పనులు చేపట్టేందుకు వంతెనమార్గం మూసివేస్తుండడంతో ఇతర మార్గాలలో వాహనదారులు రాకపోకలు చేయాల్సి ఉందన్నారు. పట్టణ గ్రామీణ ప్రజలు గ్రహించాలని తెలిపారు.

చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ ధర్మవరం ఎమ్మెల్యే అభ్యర్థిగా రుషింగప్ప

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం ఎమ్మెల్యే అభ్యర్థిగా చేనేత (తొగట) వర్గానికి చెందిన నీలూరి రుషింగప్పని జాతీయ అధ్యక్షుడు అవ్వారు మల్లికార్జున శనివారం ప్రకటించారు. జాతీయ చేనేత ఐక్య వేదిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా, బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడిగా, తొగట వీర క్షత్రియ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చేనేత బీసీ కుల సంఘాలలో ముప్పై సంవత్సరాల నుండి అణగారిన వెనుకబడిన వర్గాల కోసం అనునిత్యం సేవా కార్యక్రమాలు, ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ప్రభుత్వ పతకాలు అందే విధంగా అలుపెరగని పోరాటం చేస్తున్నారని, ఈ పోరాటం వల్లనే ఈ అవకాశం వచ్చింది అని వారు తెలిపారు ధర్మవరంలో అత్యధికంగా చేనేత వర్గానికి చెందిన ఓట్లు ఉన్నాయి కాబట్టి ప్రజలు ఓటు వేసి గెలిపిస్తే చేనేత కష్టాలు తీర్చి అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు

డీఎస్సీ పేరుతో నిరుద్యోగ యువతను మోసం చేసిన జగన్

\- మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

విశాలాంధ్ర-పుట్టపర్తి: యువతను వంచించి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి మరొకసారి యువతను మోసం చేశాడని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి విమర్శించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల సమీపిస్తున్న వేళ డీఎస్సీ పేరుతో మరొకసారి యువకులను మోసం చేయడానికి ముఖ్యమంత్రి కుట్ర పన్నాడన్నారు. ఒక్క అవకాశం అంటూ రాష్ట్ర ప్రజానీకాన్ని వంచించిన జగన్ డీఎస్సీ పేరుతో యువతను మోసం చేస్తున్నాడు అన్నారు. రాష్ట్రంలో 50,892 పోస్టులు ఖాళీగా ఉంటే 6100 పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్ ఇవ్వడం మరో కొత్త డ్రామాకు తెర లేపాడన్నారు. ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని చెప్పిన ఆయన నాలుగున్నర ఏళ్లలో యువతకు ఆయన చేసింది ఏమీ లేదన్నారు. ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేసి 2.32 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పిన హామీ ఏమైందన్నారు. దేశవ్యాప్తంగా 11 శాతం నిరుద్యోగం ఉంటే ఏపీలో 24 శాతం ఉందని పేర్కొన్నారు. కల్తీ మద్యం అమ్మకాలతో మాంధ్రప్రదేశ్‌గా మార్చాడని, గంజాయి ఉత్పత్తిలో నెంబర్ వన్‌గా రాష్ట్రాన్ని నిలిపారని ఆయన ఎద్దేవా చేశారు. కేవలం ముఖ్యమంత్రి సభ కోసం ఇంటర్మీడియట్ పరీక్షలు వాయిదా వేయడం దారుణం అన్నారు. తన సభకు బడి బస్సులను వాడుకోవ దానికి ఈ పరీక్షలు వాయిదా వేశారన్నారు. గంజాయి మాఫియా లో ఏపీ సర్కార్ పెద్దల అండదండలు ఉన్నాయని బయటపడుతోందన్నారు. కేవలం ముఖ్యమంత్రి సభ కోసం ఐదు లక్షల మంది విద్యార్థుల పరీక్షలు వాయిదా వేయడం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడడమేనన్నారు. జగన్ అవలంబిస్తున్న నిరంకుశ పాలనపై ప్రజలు తిరగబడే రోజులు దగ్గరలో ఉన్నాయని హెచ్చరించారు.

షర్మిల పర్యటన విజయవంతం చేయండి

విశాలాంధ్ర-రొళ్ల: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలనే ఉద్దేశంతో 5వ తేదీ సోమవారం మడకశిర నియోజకవర్గంలో పర్యటిస్తున్న ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల, కర్ణాటక రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, సిడబ్ల్యూసి సభ్యుడు డాక్టర్.నీలకంఠా పురం రఘువీరారెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మం డలాధ్యక్షుడు డాక్టర్ గౌడప్ప కోరారు. శనివారం విలేకర్లతో మాట్లాడుతూ గతంలో దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి మడకశిర రాజీవ్ పల్లె బాట కార్య క్రమం ఇందిరమ్మ రాజ్యం కోసం మడకశిర నుండి చేపట్టి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా అందరికీ సంక్షేమ పథకాలు అందించి అభివృద్ధిని చేపట్టడం జరిగిందని, సంతృప్తి స్థాయిలో ఫలాలు అందించిన విషయం మరువలేదని పేర్కొన్నారు. మడకశిరలో రోడ్ షో ఉంటుందన్నారు. మడకశిర అసెంబ్లీ నియోజక వర్గం కాంగ్రెస్ అభ్యర్థి కే.సుధాకర్ గెలుపుకోసమే ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారని కార్యకర్తలు, అభిమానులు విజయవంతం చేయాలని కోరారు.

నిర్ణీత గడువులోగా పథకాలు..

\- కలెక్టర్ అరుణ్ బాబు

విశాలాంధ్ర-పుట్టపర్తి : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేస్తామని కలెక్టర్ అరుణ్ బాబు పేర్కొన్నారు. గురువారం వివిధ అంశాలపై విజయవాడ నుంచి ప్రధాన సెక్రటరీ డాక్టర్ కెఎస్ జోహార్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెవిన్యూ సర్వే మూడవ దశ ఇనాము, అసైన్డ్ భూములు, స్త్రీ శిశు సంక్షేమం, చిన్నారుల అభివృద్ధి పథకం, వైద్య ఆరోగ్యం, కుటుంబం సంక్షేమం, జగనన్న ఆరోగ్య సురక్ష, ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ, ఉపాధి హామీ పథకం క్రింద కరువు మండలాలలో చేపట్టిన పనులు తదితర అంశాలను ఆయన సమీక్షించారు. అంతేగాక జిల్లాలో తాగునీటి సమస్య వేసవిలో తలెత్త కుండా ముందుజాగ్రత్త పాటించాలన్నారు. ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు చేపట్టిన ఏర్పాట్లు తదితర అంశాలను ఆయన ప్రస్తావించారు. ప్రాధాన్యత భవనాల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. కలెక్టర్ మాట్లాడుతూ, అన్ని పథకాలు అభివృద్ధిపై నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయడానికి తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో జరిగే ఇంటర్మీడియట్ పరీక్షలు పగడ్బందీగా నిర్వహిస్తామని అందుకు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. జిల్లాలో కరువు మండలాలలో ఉపాధి హామీ పనులు విరివిగా చేపట్టి వలసలు అరికడతామన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ ఎస్‌వి కృష్ణారెడ్డి, డిసిహెచ్ఎస్ తిప్పేంద్ర నాయక్, ఐసిడిఎస్ పీడీ లక్ష్మి కుమారి, సర్వే భూమి రికార్డ్స్ అధికారి రామకృష్ణ, తహసీల్దార్ అనుపమ, సిపిఓ విజయ్ కుమార్, డీఈఓ మీనాక్షి, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ సి రషీద్ ఖాన్, డీసీఓ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఏడీసీసీ బ్యాంకు వసంతోత్సవం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల ధర్మవరం ఎడిసిసి బ్యాంక్ 16 సంవత్సరాల వసంతోత్సవాల వేడుకలను బ్యాంకు మేనేజర్ నాగార్జున ఆధ్వర్యంలో శనివారం సిబ్బంది ఘనంగా నిర్వహించారు. కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఈ స్టాంపులో అదనపు రుసుము లేదు, సత్వర సేవలు, మీ ఆస్తికి రక్షణ కవచం ప్రారంభించడం జరిగిందని తెలిపారు. మా బ్యాంకు ఆదివారం రోజు కూడా పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పురుషోత్తం, నాగవేణి, రహమతుల్లా, బ్యాంకు సిబ్బంది ప్రేమ్ కుమార్, సునీల్ కుమార్, లక్ష్మీప్రసన్న, సొసైటీ సిబ్బంది సీఈవోలు పాల్గొన్నారు.

లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడానికే మహిళా వైద్యుల దినోత్సవం

స్పందన హాస్పిటల్ డాక్టర్ పావని

విశాలాంధ్ర-ధర్మవరం: లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడానికి ఈ మహిళా వైద్యుల దినోత్సవం జరుపుకుంటారని స్పందన హాస్పిటల్ డాక్టర్ పావని తెలిపారు. శనివారం మహిళా వైద్యుల దినోత్సవం సందర్భంగా పలు విషయాలను తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ డాక్టర్ ఎలిజిబెత్ బ్లాక్ వెల్ యునైటెడ్ స్టేట్స్‌లో వైద్య పట్టా పొందిన మొదటి మహిళ ఆవిడ పుట్టినరోజును ఫిబ్రవరి మూడవ తేదీన జాతీయ మహిళా వైద్య దినోత్సవం గా జరుపుకుంటున్నామని తెలిపారు. వైద్య రంగంలో మహిళలు ఇప్పటికే ఎన్నో విజయాలను సాధించడం జరిగిందని, మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నారని తెలిపారు. మహిళా వైద్యుల దృఢత్వం, అంకితభావంతో విజయాలను జరుపుకోవడానికి ఈరోజు ఒక మంచి అవకాశం అని తెలిపారు. వైద్య వృత్తిలో లింగ సమానత్వం కోసం కొనసాగుతున్న సవాళ్లు, అవకాశాల గురించి అవగాహన పెంచుకోవడానికి ఇది ఒక చక్కటి అవకాశం అన్నారు. కుటుంబంలోని పిల్లలకు ఒక గురువుగా, సమాజంలో మంచి గుర్తింపు వైద్య వృత్తిలో పొందడం జరుగుతోందని తెలిపారు.

ఎముకల పట్ల జాగ్రత్తలు అవసరం

\- డాక్టర్ పెంచల ప్రదీప్ బట్ట

విశాలాంధ్ర-ధర్మవరం: ఎముకల పట్ల ప్రజలు జాగ్రత్తలు తీసు కుంటూ అప్రమత్తంగా ఉంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అనంతపురం కిమ్స్ సవేరా హాస్పిటల్-ఎముకల వైద్య నిపుణులు డాక్టర్ పెంచల ప్రదీప్ బట్ట తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని కోటా స్కూల్ వెనుక బ్రాహ్మణ వీధిలో గల షిఫా హాస్పిటల్ లో డాక్టర్ తాహిర్ అహ్మద్ ఆధ్వర్యంలో ఉచిత ఆర్థో (ఎముకల) వైద్య శిబిరమును నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన రావడం పట్ల డాక్టర్ పెంచల ప్రదీప్ బట్ట, డాక్టర్ తాహిర్ అహ్మద్ సంతోషాన్ని వ్యక్తం చేశారు. 70 మంది రోగులు పాల్గొనడం జరిగిందని, వీరికి గల వివిధ రకాల ఎముకల సమస్యలపై వైద్య చికిత్సలను అందించి సలహాలు, సూచనలు అందజేశామన్నారు. ఉచిత ఆర్థో వైద్య శిబిరం నిర్వహించుట పట్ల రోగులు కూడా సంతోషాన్ని వ్యక్తం చేశారు. శిబిరంలో కీళ్లు అరిగి పోవుట, ఎముకలు వంకర పోవుట, కండరాలు పట్టుకోవడం, కీళ్లవాతం, రుమటాలజీ సమస్యలు, కండరాల నరాల బలహీనత, తిమ్మిరిలు, కాళ్లు మంటలు, మోకాలు, తుంటి మార్పిడి తదితర వాటికి మంచి చికిత్సలు కూడా అందించామన్నారు. మున్ముందు షిఫా హాస్పిటల్ ఆధ్వర్యంలో మరిన్ని వైద్య శిబిరాలను నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సవేరా హాస్పిటల్ మేనేజర్ షేక్షావలి పాల్గొన్నారు.

టీడీపీకి ప్రజలు పట్టం కట్టాలి ..

విశాలాంధ్ర-ధర్మవరం: వచ్చే శాసనసభ ఎన్నికల్లో టిడిపికి ప్రజలు పట్టం కట్టాలని టిడిపి నాయకులు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కమతం కాటమయ్య, పట్టణ అధ్యక్షులు పరిచే సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు ప్రచార కమిటీ ఆధ్వర్యంలో శనివారం రెండవ వార్డులో బాబు షూరిటీ భవిష్యత్తుకు గారెంటీ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటా తిరుగుతూ టిడిపి మేనిఫెస్టో పథకాలను వారు వివరించుకుంటూ ముందుకెళ్లారు. అదేవిధంగా వార్డు ప్రజల సమస్యలను నోట్ చేసుకొని, టిడిపి అధికారంలోకి రాగానే వార్డుల్లో నెలకొన్న సమస్యలను తప్పక పరిష్కరిస్తామని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలకు న్యాయం తప్పక చేస్తామని తెలిపారు. వైయస్సార్ పాలనలో అరాచకాలు, దౌర్జన్యాలు, భూ అక్రమాలు, అధికంగా ఉన్నాయని వాటిపై ప్రశ్నిస్తే కేసులు బనాయించడం దారుణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాళ్లపల్లి షరీఫ్, షీలా మూర్తి, మారుతి స్వామి, అంబటి నసత్, కుల్లా యప్ప, మాధవరెడ్డి, గోసాల శ్రీరాములు, రాజ్ కుమార్ నాయుడు, నాగేంద్ర, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ సౌజన్య లక్ష్మి సేవలు మరువలేనివి..

విశాలాంధ్ర-పరిగి : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సాధారణ బదిలీలలో భాగంగా పరిగి మండలం ప్రజలకు సుదీర్ఘ కాలం పాటు సేవలు అందించిన తహసిల్దార్ సౌజన్య లక్ష్మి కడప జిల్లా ఎర్రగుంట్ల మండలానికి బదిలీ అయ్యారు. ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో దాదాపు ఐదు సంవత్సరాల పాటు మండల ప్రజలకు విశేష సేవలు అందించిన తహసిల్దార్ సౌజన్య లక్ష్మి కన్నీటి పర్యంతమయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సుదీర్ఘ కాలం పాటు మండల ప్రజలకు సేవలు అందించిన తహసిల్దార్ సౌజన్య లక్ష్మి ఒక అధికారి మాదిరి బెసజాలకు పోకుండా తన కార్యాలయంలో పనిచేసే ఉద్యోగుల సమక్షంలో తాను ఒక సామాన్య ఉద్యోగిగా సిబ్బంది నడుమ కూర్చుని ప్రజలకు విశేష సేవలు అందించారని, అంతేకాకుండా అన్ని రాజకీయ పార్టీల నాయకులను కలుపుకొని పోతూ పేద, ధనిక అనే తేడా లేకుండా సేవలందించారని, అంత గొప్ప మనస్తత్వం కలిగినటువంటి తహసిల్దార్ సౌజన్య లక్ష్మి బదిలీపై కడప జిల్లాకు వెళ్తుండడంతో మండల ప్రజలు ఆమె బదిలీని జీర్ణించుకోలేకపోతున్నట్లు తెలిపారు. అనంతరం తాసిల్దార్ సౌజన్య లక్ష్మి మాట్లాడుతూ మండల ప్రజల ఆప్యాయత అనురాగాలను తాను మర్చిపోలేనివని తెలిపారు.

ఘనంగా దీపోత్సవ, కంకణధారణ

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని వరలక్ష్మి థియేటర్ రోడ్డు సమీపానగల శ్రీ స్వయంభు కాలభైరవ స్వామి ఆలయంలో శనివారం సాయంత్రం దోష నివారణ పూజలను పూజారి ధనుంజయ్ ఆచారి భక్తాదుల నడుమ ఘనంగా నిర్వహించారు. కాలభైరవ స్వామి విగ్రహానికి వివిధ పూలమాలలతో అలంకరించిన వైనం భక్తాదులను విశేషంగా ఆకట్టుకుంది. దీపోత్సవతదుపరి శని దోష నివారణ పూజలతో పాటు దీపోత్సవం, కంకణ ధారణ కార్యక్రమాన్ని నిర్వహించి భక్తుల పేరిటన పూజలు కూడా నిర్వహించారు.

వైసీపీని ఓడించేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారు....

\- టీడీపీ అభ్యర్థి కందికుంట

విశాలాంధ్ర-కదిరి: త్వరలో జరగనున్న ఎన్నికల్లో వైసీపీని ఓడించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని టీడీపీ అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం ఆయన నివాసంలో ఆరవ వార్డుకు చెందిన వైసిపి బిజెపి వీడి టీడీపీలో చేరారు. వీరందరికీ కందికుంట వెంకటప్రసాద్ టిడిపి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానం పలికిన అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కౌంట్ డౌన్ మొదలైందన్నారు. రెండు నెలల్లో వైసిపి దురాగతాలకు ప్రజా కోర్టులో శిక్ష పడే సమయం ఆసన్నమైందన్నారు.జగన్ రెడ్డి అరాచక పాలనకు స్వస్తి పలికేందుకు యువత, రైతులు, ప్రభుత్వ ఉద్యోగులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.చైతన్య ఆధ్వర్యంలో సురేంద్ర రవి నాయక్ రామాంజనేయులు లీలాబాయి కుళాయి బాయ్, నారాయణ ప్ప, అంజి, సురేంద్ర, గంగరాజు, సాయి, గంగులప్ప, మధు పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బండ్ల నారాయణ, చిన్నకేశవులు, పక్కీరప్ప, శ్రీనివాసులు, రమణ పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, ఆదివారం 4, ఫిబ్రవరి 2024

చౌక దుకాణాన్ని తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్

విశాలాంధ్ర-పుట్టపర్తి : పుట్టపర్తిలోని చౌక దుకాణాన్ని జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వంశీకృష్ణ రెడ్డి తనిఖీలు చేశారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని ఎనుములపల్లి చౌక దుకాణాన్ని అధికారులు పరిశీలించి తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ నిత్యవసర వస్తువులు అందించ డంలో డీలర్లు ఎలాంటి అవకతవకలకు పాల్ప డకుండా పంపిణీ చేయాలన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరల మేరకే విక్రయిం చాలని తూకాలలో ఎలాంటి మోసాలకు పాల్పడరాదని అలా పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వం అందిస్తున్న నిత్యవసర వస్తువులు లబ్ధిదారులకే చెందాలని బ్లాక్ మార్కెట్కు తర లిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. లబ్ధిదారు లకు విక్రయించే సమయాన్ని బోర్డులలో వెల్లడించాలని అదేవిధంగా ప్రభుత్వం సర్పంచ్ చేసిన వస్తువుల ధరలను బోర్డులో ప్రకటించా లన్నారు. ఈ కార్యక్రమంలో సిఎస్‌డిటి రమేష్, వీఆర్వోలు పాల్గొన్నారు.

పెనుగొండలో నీటి సమస్య పరిష్కరించాలి

నగర పంచాయతీ కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

విశాలాంధ్ర-పెనుకొండ: పట్టణంలో నీటి సమస్యను పరిష్కరించాలని పెనుకొండ నగర పంచాయతీ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్‌కు శనివారం రమేష్ ఇతర నాయకులు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 10 రోజులుగా తాగునీటి సమస్య తీవ్రంగా ఉండడం వలన ప్రజలు నీళ్ల కోసం సొంతంగా వాటర్ ట్యాంకులు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. వేసవికాలం రాకముందే తాగునీటి ఎద్దడి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన కమిషనర్ రెండ్రోజుల్లో తాగునీటి సమస్య పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో హరి, తిప్పన్నా, బాబావలి, గంగాధర్, రాజు రావు, అల్ కౌసర్ సంస్థ అహ్మద పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వానికి... అంత మంది సలహాదారులు అవసరమా ?

టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ ..

సమావేశంలో మాట్లాడుతున్న సవితమ్మ

విశాలాంధ్ర-పెనుకొండ : పెనుకొండ పట్టణ కేంద్రంలో తెదేపా కార్యాలయం నందు శనివారం టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ పాత్రికేయులతో మాట్లాడుతూ ఏపీ ప్రభుత్వం సలహాదారుల రూపంలో తన వారికీ దాదాపు 680 కోట్ల ప్రజాధనం ఖర్చు పెట్టారని ఒక్క సజ్జల రామకృష్ణ రెడ్డి కె 140 కోట్లకు పైగా ప్రజాధనం అప్పగింత ప్రజలకు ,ప్రజాధనానికి బాధ్యతగా ఉండాల్సిన ముఖ్యమంత్రి జగన్ రెడ్డి, ప్రభుత్వం సలహాదారుల రూపంలో తన వారికీ ప్రజాధనం కోట్ల లో ఇవ్వడం ఆర్థిక అరాచకానికి పరాకాష్ట వైసీపీ ప్రభుత్వం కు ఇంత మంది సలహాదారులు అవసరమా ఇష్టానుసారంగా సీఎం జగన్ సలహాదారులను నియమించారు.సలహాదారులకు వందల కోట్లు ఖర్చు పెట్టారు. స్పెషల్ కేటగిరి కింద నియమించి క్యాబినెట్ హోదా ఎలా కల్పిస్తారు? జీవోలను రహస్యంగా ఉంచడంలో ఆంతర్యం ఏంటి ప్రజలు ,మేధావులు అందరు కుల ,మత ,ప్రాంతానికి అతీతంగా ఆలోచన చేసి రాష్ట్ర భవిష్యత్తును కాపాడుకోవడానికి ముందుకు రావాలని సవితమ్మ పిలుపు ఇచ్చారు ఈ కార్యక్రమంలో కార్యకర్తలు పాల్గొన్నారు.

వైస్ ఎంపీపీ మృతదేహానికి సంతాపం తెలిపిన చౌలూరు మధుమతి రెడ్డి

విశాలాంధ్ర - హిందూపురం : హిందూపురం రూరల్ పరిధిలోని గోళ్లాపురం మాజీ వైస్ ఎంపిపి నారసింహప్ప మృతిచెందగా, శని వారం మృతదేహానికి చౌళూరు మధుమతి రెడ్డి, నాగభూషణరెడ్డి, సర్పంచ్ దేవరాజు, సింగిల్ విండో అధ్యక్షులు రంగనాథ్, వైస్ ఎంపీపీ రామాంజీ, తిమ్మారెడ్డితో పాటు వైసీపీ నాయకులు పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులకు తమ సంతాపం తెలియజేశారు.

ప్రభుత్వ హాస్పిటల్‌లో అన్నదానం

విశాలాంధ్ర-పామిడి: మండల కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్‌లో శనివారం కీర్తిసేసులు రిటైర్డ్ లెక్చరర్ గాజుల సూర్యనారాయణ మూడవ వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు అయినటు వంటి కర్ణాటక బ్యాంకు మేనేజర్ గాజుల లక్ష్మీనారాయణ హాస్పిటల్ నందు రోగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా ఎద్దులపల్లి రామకృష్ణారెడ్డి, వైద్యాధికారి డాక్టర్ ఎల్లప్ప హాజరై ప్రారంభించారు.అనంతరం బ్యాంకు మేనేజర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఆకలితో ఉన్నవారికి బుక్కెడు అన్నం పెట్టడం ఎంతో గొప్ప విషయమని అదేవిధంగా ప్రభుత్వ హాస్పిటల్ కు వచ్చే వారు ఎక్కువగా పేదవారై ఉంటారన్నారు. అందువలన అన్నదాన కార్యక్రమం వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి ఫస్ట్ వార్డ్ మాజీ కౌన్సిలర్ ప్రసాద్, లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యులు, మిత్రులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో బ్రెడ్లు పంపిణీ

విశాలాంధ్ర-యాడికి: మండల పరిధిలోని వేములపాడు గ్రామ నికి చెందిన ముల్లా లాల్ మహమ్మద్ తన తల్లి ముల్లా మహబూబ్బి మూడవ వర్ధంతి సందర్భంగా కమలపాడు రోడ్డు లోని అగాపే వృద్ధాశ్రమము లో శనివారం వృద్ధులకు బ్రెడ్లు పంపిణీ చేశారు. దాత లాల్ మహమ్మద్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమం చేయడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేస్తానని తెలియజేశారు. కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు బత్తుల ప్రసాద్ గారితో పాటు లాల్ మహమ్మద్ కుటుంబ సభ్యులు ముల్లా సయ్యద్ వలి, గౌసియా బి.హాజీవలి, ఫక్రుద్దీన్ పాల్గొన్నారు.

8న రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల కార్యవర్గం ఏర్పాటు..

విశాలాంధ్ర-గుడిబండ: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉద్యోగుల సంఘం శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు వి.బి.భాస్కర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు గోవిందప్ప,పెనుకొండ తాలూకా అధ్యక్షులు అబ్దుల్ ఖాదర్, ఆధ్వర్యం లో మడకశిర తాలూకా నూతన కార్యవర్గం ఈనెల 8వ తేదీన ఏర్పాటు చేయుటకు సన్నాహక సన్నద్ధత సమావేశము ఆర్‌అండ్‌బి బంగ్లాలో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో మడకశిర మునిసిపల్ ఉద్యోగులు పంచాయతీరాజ్, రెవెన్యూ, వైద్య ఆరోగ్యశాఖ, ఆర్‌అండ్‌బి సిబ్బంది, ఇతర శాఖల ఉద్యోగులు పాల్గొం టారని తెలిపారు.

6న కోడిపల్లిలో కొల్లాపూరి మహాలక్ష్మి జ్యోతుల ఉత్సవాలు

విశాలాంధ్ర-అగళి : మండల పరిధిలోని కోడిపల్లి గ్రామం లో ఈనెల 5 నుంచి మూడు రోజుల పాటు కొల్లాపూరి మహాలక్ష్మి ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా సోమవారం కొల్లాపూరి మహాలక్ష్మిని రత్నగిరి గ్రామం నుంచి ఊరేగింపుగా మేళతాళలతో కోడి పల్లి గ్రామానికి తీసుకొచ్చి పట్టంగా కూర్చోపెట్టనున్నారు. మంగళవారం అమ్మవారిని వివిధ పూలమాలలతో ప్రత్యేకంగా పూజలు నిర్వహించ నున్నారు. మహిళలు భక్తి శ్రద్ధలతో బియ్యం పిండితో చేసిన సెలిమిడిని జ్యోతులుగా చేసి అమ్మవారికి అర్పించనున్నారు. మూడో రోజు బుధ వారం అమ్మవారిని గ్రామంలో పురవిధులగుండా ఊరేగింపు చేపట్టి అనంతరం అమ్మవారిని రత్నగిరి దేవాలయానికి చేర్పించనున్నారు.

ప్లేట్లు, గ్లాసుల పంపిణీ..

విశాలాంధ్ర-కొత్తచెరువు: మండలంలోని తిరుమల దేవరపల్లి, కనిశెట్టిపల్లి, ప్రాథమిక పాఠశాలలోనే విద్యార్థులకు కిత్ మత్తు ఏ చారిట బుల్ ట్రస్ట్ చైర్మన్ శామీర్ ఆధ్వర్యంలో పుట్టపర్తికి చెందిన ఎన్టీఆర్ అభిమాని శ్రీకాంత్ జన్మదిన సందర్భంగా ప్లేట్లు గ్లాసులు విద్యార్థులకు వారు పంపిణీ చేశారు. అలాగే బిస్కెట్లను కూడా వారికి పంపిణీ చేశారు. తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో విద్యార్థులకు పేదలకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యా యులు మాధవి, రాజు, జావిద్, జేయబు పాల్గొన్నారు.

డీఎస్పీని కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు..

విశాలాంధ్ర-ఉరవకొండ: గుంతకల్లు నూతన డీఎస్పీగా శివభాస్కర్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శనివారం డీఎస్పీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సోనియా శీనా, ఉరవకొండ నియోజకవర్గం పార్టీ ఇంచార్జ్ పొడపాటి రామానాయుడు, జిల్లా కార్యదర్శి ఇంద్రావతి ఓబులేసు మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. గుంతకల్లు డివిజన్‌లో శాంతిభద్రతల పరిరక్షణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, పోలీసు వ్యవస్థ పటిష్టతకు కృషి చేయాలన్నారు.

తాత్కాలిక అద్దె భవనాల్లో ప్రభుత్వ ఆసుపత్రి నిర్వహణకు ఏర్పాట్లు

విశాలాంధ్ర-గుడిబండ: మండలంలోని మోరబాగల్ గ్రామంలో ప్రభుత్వం ఆసుపత్రి రూ.2 కోట్లతో మంజూరు అయిన విషయం విదితమే. ఆసుపత్రి నిర్మాణానికి టెండర్లు పిలవకపోవడంతో తాత్కాలిక అద్దె భవనాలలో ప్రభుత్వ ఆసుపత్రి నిర్వహణ ఏర్పాటు చేసే విషయమై డిఎంహెచ్వో ఎస్.వి. కృష్ణారెడ్డి, మోరుబాగల్ పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ లు భారతి, వెంగ్రలావు, గుడిబండ పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ సౌందర్య, గుండుమల పీహెచ్‌సీ శ్రీనివాస్ లతో గ్రామాన్ని సందర్శించి స్థానిక సర్పంచ్ ఆధ్వర్యంలో తాత్కాలిక భవనాలను కేటాయించాలని కోరారు. ఇదే నెల 15వ తేదీ నుండి మోరబాగల్ ప్రభుత్వ ఆసుపత్రి తాత్కాలిక భవనాల్లో కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తిప్పేస్వామి, సూపర్‌వైజర్ గోపమ్మ హెల్త్ అసిస్టెంట్ చంద్రప్ప, ఏఎన్‌ఎం రేవతి, ఆశా, యశోధ, కరియమ్మ పాల్గొన్నారు.

రథసప్తమి పోస్టర్లు విడుదల

విశాలాంధ్ర-ఉరవకొండ: ఈనెల 16వ తేదీన అనంతపురం జిల్లా పెన్నహోబిలం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో నిర్వహించుపేన్న రథసప్తమికి వేడుకలకు ఆహ్వాన పోస్టర్లను శనివారం ఆలయ ఈవో విజయ్ కుమార్ ఆధ్వర్యంలో విడుదల చేశారు. రథసప్తమి సందర్భంగా నిర్వహించే ప్రత్యేక పూజా కార్యక్రమాలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకోవాలని పేర్కొన్నారు. రథసప్తమి సందర్భంగా వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కూడా కల్పిస్తున్నట్లు ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకాచార్యులు,ఎం బాలాజీ ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

నరసింహస్వామిని దర్శించుకున్న మధుసూదన్ రెడ్డి..

విశాలాంధ్ర-ఉరవకొండ: పెన్నహోబిలం లక్ష్మీ నరసింహ స్వామిని రాష్ట్ర నాయకులు రాకెట్ల వై.మధుసూదన్ రెడ్డి శనివారం దర్శించు కున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ప్రజలందరూ కూడా సుఖశాంతులతో ఉండాలని నరసింహ స్వామిని కోరుకున్నట్లు ఆయన తెలిపారు.

వైభవంగా శ్రీవారి పల్లకోత్సవం

విశాలాంధ్ర-ఉరవకొండ: మండలంలోని పెన్నాహోబిలం లక్ష్మీనర సింహస్వామి ఆలయంలో శ్రీవారి పల్లకి ఉత్సవం కార్యక్రమం శనివారం సాయంత్రం వైభవంగా జరిగింది. శ్రీదేవి, భూదేవి సమేత నరసింహ స్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభయమానంగా తీర్చిదిద్దిన పల్లకిలో కొలవ దీర్చి ఆలయము చుట్టూ ప్రదక్షణ నిర్వహిం చారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ఈవో విజయ్‌కుమార్, అర్చకులు పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం స్వాధీనం..

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: అక్రమంగా కర్ణాటక రాష్ట్రం నుంచి మద్యం ప్యాకెట్లు తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 288 (90 ఎంఎల్) కర్ణాటక మద్యం ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్న ఎస్ఐ శ్రీనివాసులు శనివారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు కణేకల్లు మండలంలోని 43 ఉదేగోళం గ్రామానికి చెందిన పెద్ద ఆంజినేయ గారి వన్నూరుస్వామి, మణికంఠ అనే ఇద్దరు వ్యక్తులు అక్రమంగా కర్ణాటక రాష్ట్రం నుంచి మద్యం ప్యాకెట్లు తరలిస్తుండగా ఉంతకల్లు క్రాస్ వద్ద వారిని అరెస్టు చేసి 288 (90 ఎంఎల్) మద్యం ప్యాకెట్లు స్వాధీనం చేసుకోని ఇద్దరిపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరుస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీని వాసులు జగదీష్ కానిస్టేబుల్ రవి పాల్గొన్నారు.

మంచినీటి సరఫరా చేసిన టీడీపీ నాయకురాలు..

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండలో చాలా రోజుల నుంచి మంచినీరు లేక ప్రజలు అనేక ఇబ్బందులకు గురి అవుతుంటే నగరపాలక సంస్థ ఎటువంటి చర్యలు చేపట్టకపోవడంతో శనివారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కవితమ్మ తన సొంత ఖర్చులతో ఎగువగడ్డ, రెడ్డివారి వీధి, పాత పోస్టాఫీస్ కాలనీలో తాగునీటి సమస్యను నాలుగు టాంకర్ల ద్వారా ఉచిత మంచినీటి సరఫరా చేయించారు.

అంబికాకు పురం ఎంపీ టికెట్ కేటాయించండి..

విశాలాంధ్ర-లేపాక్షి : తెలుగుదేశం పార్టీలో సీనియర్ నాయకునిగా ఉంటూ ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడమే కాకుండా పార్టీ అభివృద్ధికి నిరంతరం కష్టపడే అంబికా లక్ష్మీనారాయణకు హిందూపురం ఎంపీ టికెట్ కేటాయిస్తే వాల్మీకుల అందరం కలిసి గెలిపించుకుంటామని లేపాక్షి మండల వాల్మీకులు టిడిపి నాయకులు పేర్కొన్నారు. శనివారం ఉదయం ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో టిడిపి నాయకుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కష్టపడిన నాయకునికి ఎంపీ టికెట్ కేటాయించే విధంగా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ను కోరుతామన్నారు. అంతే కాకుండా ప్రతి ఒక్కరు లెటర్ రూపంలో తమ సలహాలు సూచనలు పార్టీ అధిష్టానానికి పంపుతామన్నారు. గత ఎన్నికల్లో ఎమ్మెల్యే గెలుపొందడానికి అహర్నిశలు అంబికా లక్ష్మీనారా యణ కృషి చేశారన్నారు. పార్లమెంట్ స్థాయిలో అందరితో పరిచయాలు ప్రత్యేకంగా బీసీలతో అనుబంధాలు ఉండడమే కాకుండా గతంలో కూడా వారి సమస్యలపై నిరంతరం పోరాటం చేసిన వ్యక్తి అంబికా అన్నారు. పురంలో సుమారు 56 వేల ఓట్లకు పైగా వాల్మీకి కులస్తులు ఉన్నాయని. పక్క నియోజకవర్గాలలో కూడా వాల్మీకులు పెద్ద సంఖ్యన ఉన్నారన్నారు. వైసిపి కూడా వాల్మీకులకు టికెట్ ఇచ్చిందని టీడీపీ హిందూపురం టికెట్ కేటాయిస్తే స్థానికంగా అందుబాటులో ఉండే అంబికా లక్ష్మీనారాయణ అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. వెంటనే ఎమ్మెల్యే బాలకృష్ణ ఎంపీ టికెట్‌పై దృష్టి పెట్టి అంబికాకు టికెట్ వచ్చే విధంగా చూడాల్సిన బాధ్యత ఆయనపై ఉందన్నారు. కొద్ది రోజుల్లో పురం నుండి పెద్ద ఎత్తున విజయవాడకు వెళ్లే పార్టీ అధిష్టానం దృష్టికి టికెట్ విషయం తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ జయప్ప, మాజీ ఎంపీపీ ఆనంద్, మారుతీ ప్రసాద్, జనసేన నాయకుడు బాలాజీ, సర్పంచ్ సిద్ధార్థ, సిటీ ఆంజనేయులు నాగలింగారెడ్డి గంగిరెడ్డి ఈడిగ చంద్ర, బీసీ సెల్ రవి, బుల్లెట్ రవి, వాల్మీకి సంఘం నాయకులు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు..

రూరల్ సిఐని మర్యాదపూర్వకంగా కలిసిన వైసీపీ ప్రజా ప్రతినిధులు

విశాలాంధ్ర-ముదిగుబ్బ: మండల పరిధిలోని పోలీస్ స్టేషన్ అప్ గ్రేడ్ కావడంతో ,రూరల్ సర్కిల్ పోలీస్ స్టేషన్ కు నూతనంగా బాధ్యతలు చేపట్టిన సిఐ కృష్ణమరాజు నాయక్ ను, శనివారము మండల ప్రజా ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి పూలమాల వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల కన్వీనర్ సివినారాయణరెడ్డి, జెడ్పీటీసీ తిరుమల సేవే నాయక్, మల్లా గుండ్ల భాస్కర్ పాల్గొన్నారు.

ఎల్‌కే అద్వానీకి భారతరత్న లభించడం అభినందనీయం

విశాలాంధ్ర-ముదిగుబ్బ: బీజేపీ కురువృద్ధుడు, మాజీ డిప్యూటీ ప్రధాని లాల్ కృష్ణ అద్వానీకి, మన దేశపు అత్యున్నత పౌర పురస్కారాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఎల్‌కే అద్వానీకి భారత అత్యున్నత పౌర పురస్కారం భారతరత్నను ప్రదానం చేయనున్నట్లు, స్వయంగా లాల్ కృష్ణ అద్వానీ ఇంటికి ప్రధాని నరేంద్ర మోదీ శనివారం వెళ్లి ప్రకటించారు. ఈ సందర్భంగాభారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర రీసెర్చ్ కో కన్వీనర్ సోమల ప్రకాష్ నాయుడు. బిజెపి పితామహుడు ఎల్ కె అద్వానీకి శుభాకాంక్షలు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ధన్యవాదాలు తెలిపారు.